ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -78 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 7 జులై 2026

## ఏపీ సమగ్రాభివృద్ధికి
# త్రైపాక్షిక వ్యూహం

**విశాఖలో 'బే సిటీ'.. అమరావతి, తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు: అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం**

**విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళిక**

**6 నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ఆదేశం**

**మూడు రీజియన్లలో ప్రైవేట్ భాగస్వామ్యంతో స్పోర్ట్స్ సిటీల ఏర్పాటు**

**51.88 చ.కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి కార్యాచరణ**




**అమరావతి,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ఏర్పాటు చేసిన మూడు ఎకనామిక్ **మిగతా 2లో...**

## ఆరు రోజుల పాటు
# ప్రధాని విదేశీ పర్యటన

ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ

గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్

ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు



**న్యూఢిల్లీ,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే **మిగతా 2లో...**



# యుద్ధోన్మాదులను చంపాల్సిందే

ఖమేనీ అంత్యక్రియలకు

భారీగా తరలి వస్తున్న జనం

ట్రంప్, నెతన్యాహూలపై ప్రజాగ్రహం

**టెహ్రాన్ : జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగర వీధులు ప్రజా సందోహంతో కిక్కిరిసిపోయాయి. అమెరికా–ఇజ్రాయిల్ దాడులలో ప్రాణాలు కోల్పోయిన మాజీ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరైన**మిగతా 2లో...**

## ఎపిలో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు

**ప్రమాణం చేయించిన ప్రధాన న్యాయమూర్తి లీసాగిల్**

**అమరావతి,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా నియమితులైన సునీత గంధం, ఆలపాటి గిరిధర్, పురుషోత్తమ్ కుమార్ చింతలపూడి అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించారు.**మిగతా 2లో...**



## ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**అమరావతి,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. పలు జిల్లాలకు ఓఎస్డీలను, అదనపు ఎస్పీలను నియమిస్తూ కూటమి ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో భాగంగా మార్కాపూర్ జిల్లా ఓఎస్డీ (అడ్మినిస్ట్రేషన్)గా**మిగతా 2లో...**




# పర్యాటకంకు పెద్దపీట

**తారామతి బారాదరి, దుర్గం చెరువుల అభివృద్ధి**

**మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌ల ఆధునీకీకరణ**

**ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు**

**పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్దం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి **మిగతా 2లో...**



## ఎపిలో విలేజ్ మార్ట్‌లు

**మార్కెట్ ధరలకన్నా తక్కువగా సరుకుల విక్రయం**

**ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**



**గుంటూరు,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామాల్లో విలేజ్ మార్ట్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకే నిత్యావసరాల అమ్మకాలు జరగనున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం లాల్‌పురంలో పైలట్ ప్రాజెక్ట్‌ను ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల **మిగతా 2లో...**

# కడలిలో కల్లోలం

**ఒకరు మృతి, ఆరుగురి గల్లంతు..**

**విశాఖలో కొనసాగుతున్న గాలింపు**



**అనకాపల్లి తీరంలో పడవ బోల్తా పడి మత్స్యకారుడు మృతి**

**నేవీ, కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో సహాయక చర్యలు**

**సమాచారం కోసం మత్స్యకారుల కుటుంబసభ్యుల ఆందోళన**

**గాలింపు ముమ్మరం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం**

**విశాఖజూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో సోమవారం రెండు వేర్వేరు విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. అనకాపల్లి జిల్లాలో పడవ బోల్తా పడిన ఘటనలో ఒక మత్స్యకారుడు మృతి చెందగా, విశాఖ తీరంలో గల్లంతైన**మిగతా 2లో...**

## జూన్ 2028 నాటికి
# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు**

**ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు**

**ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ 2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. **మిగతా 2లో...**



## ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు.. లక్ష ఉద్యోగాలు

**ఎపి లక్ష్యం ఇదేనని వెల్లడించిన మంత్రి లోకేశ్**



# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

**మొదటిపేజీ తరువాయి**

లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# జూన్ 2028 నాటికి ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**మొదటిపేజీ తరువాయి**

అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. రోజున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్‌ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని
మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే పక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్‌ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఎ÷-లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీ సమగ్రాభివృద్ధికి త్రైపాక్షిక వ్యూహం

**మొదటిపేజీ తరువాయి**

రీజియన్ల అభివృద్ధిపై సోమవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఉద్యాన పంటలతో కడప జిల్లా లింగాల మండలం సాధించిన అద్భుత ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని, మొత్తం రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతాలను తలదన్నేలా, లింగాల మండలంలో ప్రజల తలసరి ఆదాయం రూ. 7.30 లక్షలుగా ఉండటం ఉద్యాన పంటల సత్తాకు నిదర్శనమని సీఎం అన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (టీఈఆర్) అభివృద్ధికి హార్టికల్చర్ ఒక గ్రోత్ ఇంజిన్‌గా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలో 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించారు.

**ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్‌లు**

విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఇప్పటికే ఆవిష్కరించగా, రాబోయే ఆరు నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్లకు కూడా మాస్టర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ ముసాయిదా ప్రణాళికలను ప్రజలు, ప్రజాప్రతినిధుల ముందు ఉంచి, వారి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే తుదిరూపు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి జిల్లాకు రెండు నెలల్లోగా 'డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్' రూపొందించాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ఉన్న వనరులు, అవకాశాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు నిర్దేశించారు.

**'వైజాగ్ బే సిటీ'.. పర్యాటక సర్క్యూట్‌లు**

విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో 51.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్-ఇన్నోవేషన్, గ్లోబల్ టాలెంట్-ఎలైట్ లివింగ్ అనే మూడు మూలస్తంభాలపై ఈ నగరాన్ని నిర్మించాలని సూచించారు. ఇక్కడ 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని అధికారులు సీఎంకు వివరించారు.

రాబోయే మూడు నెలల్లో విశాఖలో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అరకు-పాడేరు-విశాఖను ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని, సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

**అమరావతి, తిరుపతి రీజియన్ల అభివృద్ధి**

రాష్ట్ర జనాభాలో 32 శాతం, భౌగోళికంగా 33 శాతం విస్తరించి ఉన్న అమరావతి ఎకనామిక్ రీజియన్ (ఏఈఆర్) అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. మొత్తం 9 జిల్లాల పరిధిలోని ఈ రీజియన్‌లో ఆక్వా, పామాయిల్, కోకో ఉత్పత్తులతో పాటు కొల్లేరు సరస్సును అభివృద్ధికి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మరోవైపు, విశాఖ, అమరావతి రీజియన్లతో పోటీపడేలా తిరుపతి ఎకనామిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

ఖనిజ సంపద, పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు, పర్యాటక ప్రాంతాలతో టీఈఆర్‌కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయన్నారు. శ్రీసిటీ, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఈ ప్రాంతం స్వర్గధామం కావాలన్నారు.స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో టీఈఆర్ వాటాను 0.90 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మూడు రీజియన్ల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, మూడు రీజియన్ల ప్రత్యేక అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేశ్ కుమార్, యువరాజ్ పాల్గొన్నారు.

# యుద్ధోన్మాదులను చంపాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

ప్రజానీకం కన్నీరుమున్నీరవుతున్నారు. కొందరైతే ఆగ్రహం పట్టలేక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూలను హతమార్చాలని డిమాండ్ చేశారు. ఉదయం ప్రార్థనలు ప్రారంభం కావడానికి ముందే ప్రజలు పెద్ద ఎత్తున గ్రాండ్ మొసల్లాకు చేరుకున్నారు. ఇరాన్ పతాకాలతో పాటు ప్రతీకారానికి చిహ్నంగా ఎర్ర జెండాలను, ఖమేనీ చిత్ర పటాలను పట్టుకొని అమెరికా, ఇజ్రాయిల్ దేశాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంత్యక్రియలు ప్రారంభమైన రోజుతో పోలిస్తే జనం తాకిడి చాలా ఎక్కువగా ఉంది. వాతావరణం ఉద్రేకపూరితంగా కన్పించింది.'ప్రపంచంలోనే అత్యంత నీచమైన వ్యక్తి ఇంకా ఎందుకు జీవించి ఉన్నాడు? ట్రంప్‌కు ఈ ప్రపంచం ఇక ఎంత మాత్రం మంచి ప్రదేశం కాదు. మన ఇమామ్‌ను చంపిన వ్యక్తిని మనం ఎందుకు చంపకూడదు? మనం అలా చేయకపోతే అవమానకరం అవుతుంది' అని మహమ్మద్ రసూలీ అనే కవి జనసమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. రసూలీ ప్రసంగిస్తున్నంత సేపూ ప్రజలు కరతాళధ్వనులతో తమ మద్దతు తెలియజేశారు. 'ట్రంప్‌ను చంపాల్సిందే' అని రాసి ఉన్న ప్లకార్డు ఓ వ్యక్తి చేతిలో కన్పించింది.అమెరికా-ఇజ్రాయిల్ సేనల దాడులు మొదలైన తర్వాత ఇరాన్ రాజకీయ, సైనిక నాయకత్వం బహిరంగంగా కలిసి కనిపించడం ఇదే మొదటిసారి. 'మీరు మనుషులను చంపగలరు. కానీ ఆదర్శాలను కాదు' అని అర్మేనియాలోని ఇరాన్ రాయబారి ఖలీల్ షిర్ఘోలామీ అన్నారు. పశ్చిమ దేశాలకు నాగరికత, చరిత్ర, గౌరవం లేవని మండిపడ్డారు. శత్రువులపై పగ, ఖమేనీ రక్తానికి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మహమ్మద్ బఘేల్ జోల్గదర్ చెప్పారు. కాగా యుద్ధ సమయంలో ప్రజలకు దూరంగా ఉన్న పలువురు నేతలు, సైనికాధికారులు అంత్యక్రియలలో కనిపించారని 'ది గార్డియన్' పత్రిక తెలిపింది. ఖమేనీ కుమారులు ముస్తఫా, మసూద్, మెయిసామ్‌లు తండ్రి శవపేటిక పక్కనే నిలబడ్డారు. సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ మాత్రం హాజరు కాలేదు. భార్య అంత్యక్రియలకు కూడా ఆయన వెళ్లలేదు. ఖోమ్‌కు చెందిన 97 ఏండ్ల మతగురువు నేతృత్వంలో ప్రార్థనలు జరిగాయి. యుద్ధోన్మాదానికి బలైన 14 నెలల ఖమేనీ మనుమరాలి శవపేటికను చూసి జనం భోరున విలపించారు. ఖమేనీ జన్మస్థలమైన మషద్‌లోని ఇమామ్ రెజా మందిరంలో ఖననం చేయడానికి ముందు పార్థివ దేహాన్ని ఇరాన్, ఇరాక్ మీదుగా ఊరేగింపుగా తీసికెళతారు.ఖమేనీ అంత్యక్రియల ఊరేగింపులో పాల్గొనేందుకు ప్రజలు సోమవారం నల్లని దుస్తులు ధరించి భారీగా తరలి వచ్చారు. ఖమేనీ భౌతికకాయం ఉన్న శవపేటికతో పాటు ఆయన కుటుంబ సభ్యుల శవపేటికలను కూడా ఓ ట్రక్కుపై ఉంచారు. శవపేటికలను టెహ్రాన్ వీధుల మీదుగా మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలిస్తు న్నారు. ఈ ప్రయాణానికి 12 గంటలకు పైగా సమయం పడుతుంది. ఊరేగింపు సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున కవాతు జరిపారు.

# ఎపిలో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు





**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో కేంద్ర న్యాయశాఖ అధికారిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నియామకాలతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29 నుంచి 32కు పెరిగింది. హైకోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన అదనపు న్యాయమూర్తులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**మొదటిపేజీ తరువాయి**

నవ్ జ్యోతి మిశ్రాను నియమించారు. తూర్పుగోదావరి (రాజమండ్రి) అదనపు ఎస్పీ అడ్మిన్‌గా పాటిల్ దేవ్ రాజ్ మనీష్‌ను బదిలీ చేశారు. అలాగే మండా జావలి అల్ఫోన్స్‌ను పోలవరం జిల్లా ఓఎస్డీగా నియమించారు. అమరావతి ఓఎస్డీ లా అండ్ ఆర్డర్‌గా మనోజ్ రామనాథ్ హెగ్డేను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రోహిత్ కుమార్ చౌదరికి పల్నాడు జిల్లా అదనపు ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. నంద్యాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా (ఏఎస్పీ) సుస్మితను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

------------

# ఎపిలో విలేజ్ మార్ట్‌లు

**మొదటిపేజీ తరువాయి**

మీడియాతో మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రస్తుతం ఒక్కరోజే 7 విలేజ్ మార్ట్‌లు ప్రారంభించామని తెలిపారు. జగన్ హయాంలో రాష్ట్రంలోని 29,750 రేషన్ షాపులను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి నాదెండ్ల మండిపడ్డారు. గ్రామీణ రేషన్ వ్యవస్థలో కార్పొరేట్ తరహా సంస్కరణలు తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా రేషన్ షాపులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా 1,000 మినీ మార్ట్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఓపెన్ మార్కెట్ రేట్ల కంటే రూ.3 నుంచి రూ.4ల తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మిల్లెట్స్ పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతానికి 60 రకాల సరకులతో మీ మార్ట్‌లు ప్రారంభించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో 250 రకాల వస్తువులు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. విలేజ్ మార్ట్‌ల్లో కూడా త్వరలోనే డిజిటల్ పేమెంట్స్ అవకాశం కల్పిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు.. లక్ష ఉద్యోగాలు

## ఎపి లక్ష్యం ఇదేనని వెల్లడించిన మంత్రి లోకేశ్

**అమరావతి,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)** ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సోమవారం దక్షిణ కొరియాలో సియోల్ బిజినెస్ ఏజెన్సీ కొరియన్ స్టార్టప్ ఫౌండర్లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొని మాట్లాడారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లోకి కొరియన్ స్టార్టప్‌లకు ఆహ్వానం పలికారు. భారతదేశ ఏఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. అమరావతి కేంద్రంగా ఆర్టీఐహెచ్.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, అనంతపురంలో ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటికే 2,500కు పైగా స్టార్టప్‌లకు ఆర్టీఐహెచ్ మద్దతు ఇచ్చిందని వివరించారు. 5,200 మందికి పైగా వ్యవస్థాపకులకు ఇన్నోవేషన్ హబ్ భాగస్వామ్యం కల్పించిందని వెల్లడించారు. స్టార్టప్‌లకు సీడ్ ఫండ్, డీప్ టెక్ గ్రాంట్లు, పెట్టుబడి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భాగస్వామ్యంతో డీప్ టెక్ ఏంజెల్ ఫండ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇండియా-కొరియా స్టార్టప్ కారిడార్ ఏర్పాటుకు కలిసి పనిచేద్దామని మంత్రి లోకేశ్ సూచించారు. కొరియన్ కంపెనీల కోసం ప్రత్యేక 'కొరియా డెస్క్' ఏర్పాటుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టార్టప్‌లకు కొరియా మార్కెట్.. కొరియా స్టార్టప్‌లకు భారత్ మార్కెట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. లాజిస్టిక్స్, ఫిన్‌టెక్, డీప్‌టెక్, అడ్వాన్స్‌డ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్‌లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. అమరావతిలో దేశ తొలి క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీలో 133 క్యూబిట్ ఎఃఓ క్వాంటం సిస్టమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌తో స్టార్టప్‌లకు భారీ కంప్యూటింగ్ సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

-------------

# పర్యాటకంకు పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి**

చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు.గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.

# కడలిలో కల్లోలం

**మొదటిపేజీ తరువాయి**

ఆరుగురు మత్స్యకారుల కోసం రెండో రోజూ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ రెండు సంఘటనలతో మత్స్యకార గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా రేవూపోలవరం తీరంలో నలుగురు మత్స్యకారులతో వెళుతున్న పడవ అలల ఉద్ధృతికి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సురక్షితంగా ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. చోడిపల్లి సింహాద్రి (రేవూపోలవరం వాసి) అనే మత్స్యకారుడు గల్లంతై మృతి చెందాడు. అతని మృతదేహం ఒడ్డుకు కొట్టుకువచ్చింది.మరోవైపు విశాఖ తీరంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం భారత నావికాదళం, కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు సంయుక్తంగా ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్, ప్రత్యేక నౌక, రెస్క్యూ బోట్లతో గాలింపును కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో కార్గో షిప్ ద్వారా రక్షించబడిన కారి చిన్న అనే మత్స్యకారుడు (బోటు యజమాని) ఇచ్చిన సమాచారం ఆధారంగా సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి 72 గంటలు చాలా కీలకమని, మత్స్యకారులు ప్రాణాలతో దొరుకుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించి, గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఐజీ గోపీనాథ్ జెట్టి సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారడంతో, ఈ నెల 1న వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. గల్లంతైన తమ వారి గురించి సరైన సమాచారం అందించడం లేదంటూ వారి కుటుంబసభ్యులు విశాఖలో ఆందోళన చేపట్టారు. దీంతో తీర ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# చెత్త వివాదం..

## తాగుబోతుల మూకుమ్మడి దాడి




**తప్పిన ప్రాణాపాయం.. రక్షణ కల్పించండి**

**జిల్లా ఎస్పీకి బాధిత కుటుంబం సభ్యులు ఫిర్యాదు**

**అనంతపురం క్రైమ్, జూలై 06 (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఓ ఇంటిపై తాగుబోతులు మూకుమ్మడి దాడి చేశారు. అంతటితో ఆగకుండా మహిళ అని చూడకుండా తన ఛాతీపై తన్నినారని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.అనంతపురం అర్బన్ పరిధిలో ఉన్న హమాలీ కాలనీలో నివాసం ఉంటున్న ఓ కుటుంబం ఇంటి ముందు గత వారం రోజుల క్రితం చెత్త, మద్యపానం సేవించిన గ్లాసులు వేయడంతో వివాదం కాస్త చిలికి చిలికి గాలివానలా మారింది.ఇంటిలో అద్దెకువున్న వారు అదే ఇంటి యజమానికి ఈ విషయాన్ని చెప్పారనే నెపంతో మున్నా నగర్ ప్రక్కనున్న ఆకులగేరు కు సంబంధించిన కొంతమంది రౌడీ మూకలు ఓ సామాజిక వర్గానికి చెందిన కుటుంబం పై విచక్షణా రహితంగా దాడి చేయడం జరిగిందని బాధిత కుటుంబం సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది.

**మారణాయుధాలతో సుమారు 20 మంది ఇంటిపై దాడి**

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హమాలీ కాలనీలో తాము నివాసం ఉంటున్నామని అయితే చెత్త వేయడంపై తలెత్తిన వివాదం కాస్త మూకుమ్మడి దాడికి దారితీసిందని బాధిత కుటుంబ సభ్యులు అన్నారు. మారణాయుధాలతో సుమారు 20 మంది తమ ఇంటిపై దాడి చేసి మహిళలు, చిన్నారులను సైతం భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు.

తమ ఇంటి పక్కనే నివసించే ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు చెత్త వేయడంపై కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ గొడవ కాస్త కుటుంబ సభ్యుల ప్రాణాల మీదకు వచ్చింది.

**నిందితులపై నామమాత్రపు కేసులతో సరిపెట్టారు**

ఈ విషయాన్ని ఇంటి యజమాని దృష్టికి తీసుకెళ్లడంతో కక్ష పెంచుకున్న వారు తన అనుచరులతో కలిసి దాడికి పాల్పడ్డారని అన్నారు. మద్యం మత్తులో వచ్చిన వ్యక్తులు ఇనుప రాడ్లు, మారణాయుధాలతో మహిళలు అని చూడకుండా విచక్షణ లేకుండా దాడి చేసి ఇంటి సామగ్రిని ధ్వంసం చేశారని తెలిపారు. కుటుంబ సభ్యులు ప్రాణభయంతో బయటకు పరుగులు తీయడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రధాన నిందితులుగా ఉన్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అయితే దాడిలో పాల్గొన్న మిగిలిన వారిపై చర్యలు తీసుకోలేదని, రాజకీయ పలుకుబడి కారణంగా నామమాత్రపు కేసులతో సరిపెట్టారని బాధితురాలు తెలిపారు. అందులో భాగంగా దాడిలో పాల్గొన్న వారందరినీ వెంటనే అరెస్టు చేసి తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదును అందజేశారు. విచక్షణ కోల్పోయి

ఓ కుటుంబ సభ్యులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం. సభ్య సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుంది. మద్యం సేవించిన గ్లాసులతో సహా చెత్త వేయడంతో అదే ఇంటిలో అద్దెకు ఉంటున్న వారు ఇంటి యజమానికి చెప్పడంతో ఇది జీర్ణించుకోలేని ఓ సామాజిక చెందిన వ్యక్తులు మరో సామాజిక కుటుంబంపై దాడి జరగడంతో హమాలికాలనిలో చర్చనీయాంశంగా మారింది.

## త్రీటౌన్ సీఐగా కౌలుట్లయ్య బాధ్యతల స్వీకరణ



**అనంతపురం క్రైమ్, జూలై 06,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగర త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా కౌలుట్లయ్య అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. పోలీసు శాఖలో చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనను త్రీటౌన్ సీఐగా నియమించారు. ఇంతకుముందు శింగనమల పోలీస్ స్టేషన్‌లో సీఐగా సేవలందించిన ఆయన, అక్కడ విధి నిర్వహణలో సమర్థ అధికారిగా గుర్తింపు పొందారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందితో సమావేశమైన కౌలుట్లయ్య పోలీసు శాఖకు సంబంధించిన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.

**పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తాం**

ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదుల పరిష్కారంలో వేగంగా స్పందించే విధంగా చర్యలు ఉంటాయని చెప్పారు. పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని, ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని కౌలుట్లయ్య వెల్లడించారు.

## ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ధనుంజయ



**శ్రీ సత్యసాయి సంక్షేమం, జూలై 06,(రిపబ్లిక్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైనందుకు యం. ధనుంజయ హర్షం వ్యక్తం చేశారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా తనకు అండగా నిలిచి ప్రోత్సహించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంత కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తూ, ఎస్సీ సమాజ అభ్యున్నతి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని ధనుంజయ పేర్కొన్నారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ముతవల్లీలతో జిల్లా కలెక్టర్ సమావేశం





**అనంతపురం కలెక్టరేట్, జూలై 06,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు శ్రీ షకీల్ షఫీ ఆధ్వర్యంలో అనంతపురం నియోజకవర్గంలోని మసీదుల ఇమాములు, మౌజెన్లు, ముతవల్లీలతో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సమావేశం నిర్వహించారు.

**ప్రతి ఒక్కరూ నిర్ణీత సమయంలోనే నమోదు పూర్తి చేసుకోవాలి**

ఈ సందర్భంగా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ, ఓటరు నమోదు, ఓటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. 2002 ఓటరు జాబితాలో పేరు లేకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బీఎల్‌ఓలు ఓటరు నమోదు ఫారాలు అందజేసినప్పుడు, అలాగే పూర్తి వివరాలతో తిరిగి స్వీకరించినప్పుడు తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వాలని స్పష్టం చేశారు.

బీఎల్‌ఓలు ఇచ్చిన ఫారాలను పూర్తిగా నింపి ఆలస్యం చేయకుండా తిరిగి అందజేయాలని ఓటర్లకు సూచించారు. ఎస్‌ఐఆర్ నమోదు ప్రక్రియ గడువు పొడిగింపు ఉండదని, అందువల్ల ప్రతి ఒక్కరూ నిర్ణీత సమయంలోనే నమోదు పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.ఒకవేళ బీఎల్‌ఓలు ఫోన్‌లో అందుబాటులో లేకపోతే సంబంధిత యాప్‌లోని బుక్ ఏ కాల్ ఆప్షన్‌ను వినియోగించాలని సూచించారు. ఆ విధంగా వచ్చిన కాల్స్, వాటికి బీఎల్‌ఓలు ఇచ్చిన స్పందనపై జిల్లా కలెక్టర్ నేరుగా పర్యవేక్షణ చేస్తారని, ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**సెల్ఫ్ డిక్లరేషన్ ఫారం ద్వారా ఓటరు నమోదు**

అవసరమైన పత్రాలు లేని వారు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ ఫారం ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆ ఫారాన్ని బీఎల్‌ఓకు అందజేసి తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని బీఎల్‌ఓలకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే 2002 నాటి ఓటరు డేటా పరిశీలన పనిభారం కారణంగా కొన్ని ప్రాంతాల్లో కొత్త ఓటర్ల నమోదును అనంతరం చేపడుతున్నట్లు వివరించారు.అనంతపురం పట్టణంలోని అన్ని మసీదుల్లో ఎస్‌ఐఆర్ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని, ఈ సందర్భంగా ఇమాములు, మత పెద్దలు, స్వచ్ఛంద సంస్థలను కలెక్టర్ అభినందించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పర్యవేక్షణలో ఆర్డీవోలు, డీఆర్‌ఓలు, తహసీల్దార్లు, బీఎల్‌ఓలు సమన్వయంతో అత్యధిక శాతం ఓటర్ల నమోదును పూర్తి చేయడానికి కృషి చేస్తున్న తీరును మత పెద్దలు, ఇమాములు, ప్రజా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ పైన వైయస్సార్సీపి బి ఎల్ఏ లు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి**





**చిప్పగిరి జూలై 6, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల కేంద్రం క్యాంప్ కార్యాలయంలో బి ఎల్ ఎ లకు ఎస్ ఐ ఆర్ పైన అవగాహన సదస్సు నిర్వహించిన ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు బూసినే విరుపాక్షి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పైన వైయస్సార్ పి బి ఎల్ ఎ లు అందరు అప్రమతంగా ఉండాలని బి ఎల్ ఓ తో పాటు ప్రతి ఒక్క వైయస్సార్ పి బి ఎల్ ఎ లు ఇంటి ఇంటికి తిరగాలన్నారు, వైయస్సార్సీపి సానుకూలంగా ఉంటే ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాలి అని, 18 సంవత్సరాలు నిండిన ప్రత ఒక్క యువతకు ఓటు వచ్చే విదంగా చూడాలి అని మన బి ఎల్ ఎ అందరు మై బూత్ మై ఓటర్ యాప్ లో అందరు కచ్చితంగా మొబైల్ నెంబర్ ఎంట్రీ చేసి సర్వే పూర్తి చేయాలి అని,ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ శేఖర్, మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్, మండల బి ఎల్ ఎ అధ్యక్షులు షాకీర్ , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయం



**మహానంది, జూలై 6, (రిపబ్లిక్ న్యూస్)** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గుండంపాడు రస్తాలో బహుళ ప్రయోజన సౌకర్య గోదాంను ఆయన ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామంలోని రైతుల వేసిన పంట పొలాల విత్తనాలు భద్రపరచుకునేందుకు ఈ గోదాన్ని ఏర్పాటు చేశామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.లక్ష్మీరెడ్డి, ఎస్. సుబ్బయ్య, కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ హుస్సేన్ భాష, ఎస్ డి ఎల్ సి ఓ మురళి కృష్ణ, జూనియర్ ఇన్స్పెక్టర్ ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## చమన్ సాబ్ ప్రస్తావన ఆపండి

### ప్రకాశ్‌రెడ్డికి రమీజా బేగం ఘాటు హెచ్చరిక



**అనంతపురం, జూలై 6 (రిపబ్లిక్ న్యూస్):** మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని, ఆయన ప్రస్థావన ఆపాలని ఆయన భార్య, టీడీపీ మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రమీజా బేగం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఘాటుగా హెచ్చరించారు.సోమవారం చమన్ సాబ్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**పరిటాల కుటుంబంతో గత 40 ఏళ్ల ఆత్మీయ అనుబంధం**

ఈ సందర్భంగా రమీజా బేగం మాట్లాడుతూ చమన్ సాబ్ మరణించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఆయన పేరును పదేపదే ప్రస్తావిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడడం మంచి పద్ధతి కాదని ఆమె విమర్శించారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకు చమన్ సాబ్ పేరును ఉపయోగించవద్దని ప్రకాష్‌రెడ్డికి సూచించారు.పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి గత 40 ఏళ్లుగా ఆత్మీయ అనుబంధం కొనసాగుతోందని, ఆ అనుబంధం ఇప్పటికీ యథాతథంగా ఉందని రమీజా బేగం స్పష్టం చేశారు. తమ కుటుంబానికి అన్ని సందర్భాల్లో పరిటాల కుటుంబం అండగా నిలిచిందని చెప్పారు. తమ కుటుంబ సంబంధాలను రాజకీయాల్లోకి లాగడం సమంజసం కాదన్నారు.రాజకీయాలు రాజకీయాలుగానే ఉండాలని, వ్యక్తిగత సంబంధాలు, మరణించిన వ్యక్తుల పేర్లను రాజకీయ విమర్శలకు వాడుకోవడం సరికాదని ఆమె పేర్కొన్నారు. ఇకపై చమన్ సాబ్ పేరును ప్రస్తావిస్తూ రాజకీయ ప్రయోజనం పొందేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా సహించబోమని హెచ్చరించారు.

## పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ & కాలేజ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర పీఎంశ్రీ బృందం



**పాములపాడు జులై 6 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన పాములపాడులోని, ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలను రాష్ట్ర పీఎంశ్రీ అధికారి పి.వెంకటేశ్వరరావు, ఏఎంఓ వి.మాధవి లత ఈరోజు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల అసెంబ్లీలో విద్యార్థులను ఉద్దేశించి పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందిస్తున్న భోజనం, తాగునీరు మరియు ఇతర సౌకర్యాలు అత్యంత సంతృప్తికరంగా ఉన్నాయని విద్యార్థులు తెలియజేశారు.అనంతరం అధికారులు పాఠశాలలోని, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ ప్రయోగశాలలు, అటల్ టింకరింగ్ ల్యాబ్, బీటీ వెల్నెస్ కేంద్రం, గ్రంథాలయం, ఐటీ విభాగం, ఫిజికల్ ఎడ్యుకేషన్ గదులను, తదితర విభాగాలను సందర్శించి, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయని, రికార్డులు పద్ధతిగా, సక్రమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పీఎంశ్రీ అధికారి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాములపాడు ఏపీ మోడల్ స్కూల్‌కు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు ఉందన్నారు. ఆ ప్రతిష్ఠను మరింతగా నిలబెట్టుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, అత్యుత్తమ ఫలితాలను అందించాలని సూచించారు.ఈ తనిఖీ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర అధికారులు వెంట ఉండి, పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, మౌలిక సౌకర్యాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు.

## చిప్పగిరి మండలం సర్వేయర్ గా నారాయణ



**చిప్పగిరి జూలై, 6, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల సర్వేయర్ గా నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు, భూ సర్వే లో ప్రజల సమస్యల నిబంధన మేరకు వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, రెవెన్యూ కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## అనంతపురం అండర్-19 జట్టు కెప్టెన్‌గా గుత్తి యువకుడు




**అనంతపురం/ గుత్తి, జూలై 6: (రిపబ్లిక్ న్యూస్)** కడపలో జూలై 7 నుంచి 24వ తేదీ వరకు జరిగే అంతర్‌జిల్లా అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌కు అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఏడీసీఏ) జిల్లా జట్టును ప్రకటించింది. ఈ టోర్నీలో అనంతపురం జట్టు కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల జట్లతో తలపడనుంది.జిల్లా అండర్-19 జట్టుకు గుత్తికి చెందిన ఎం. భువనేశ్వర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసినట్లు ఏడీసీఏ కార్యదర్శి యుగంధర్ రెడ్డి తెలిపారు. భువనేశ్వర్ నాయకత్వంలో జట్టు మెరుగైన ప్రతిభ కనబరుస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.భువనేశ్వర్ ఎంపిక సందర్భంగా కార్యదర్శి యుగంధర్ రెడ్డి, ప్రధాన కోచ్ ఆర్. కుమార్ (జోషి), కోచ్ మగి,ఇతర కోచ్‌లు, క్రీడాకారులు ఆయనను అభినందించారు. టోర్నమెంట్‌లో జట్టును విజయవంతంగా ముందుండి నడిపించి జిల్లా ప్రతిష్ఠను నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# ఘనంగా డాక్టర్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి.






**రైల్వే కోడూరు జూలై 6 రిపబ్లిక్ న్యూస్.**
భారత ప్రభుత్వం యువజన క్రీడల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మై భారత్ తిరుపతి, గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ రైల్వే కోడూరు వారి ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు పంచాయతీ కడప చెన్నై జాతీయ రహదారి ఆనుకొని ఉన్న కాస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బిజెపి నాయకులు గడ్డం చెంగల్ రాజు, ముక్కా రూపేష్ రెడ్డి కలిసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం చెంగల్ రాజు మాట్లాడుతూ భారత దేశ గొప్ప నాయకులలో ఏక్ దేశ్, ఏక్ విధాన్, ఏక్ ప్రధాన్ అనే నినాదంతో జాతీయ సంకల్పానికి ప్రాణం పోసి ఏక్ జండా ఏక్ భారత్ కోసం అవిశ్రాంత పోరాటం చేసిన గొప్ప దేశ భక్తుడు, నాయకుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ముక్కా రూపేష్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల రంగాన్ని భారత దేశానికీ దిశా నిర్దేశం ఏర్పచిన మహోన్నత వ్యక్తి గురించి ఈ రోజు గుర్తు చేసుకుంటూ అయన జయంతి ఉత్సవ కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషమన్నారు. ట్రస్ట్ చైర్మన్ కె. పార్థసారథి మాట్లాడుతూ తిరుపతి జిల్లా యువ అధికారి సహకారంతో మై భారత్ ద్వారా యువత వికాసానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కళాశాల అధ్యాపకురాలు ఎమ్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం మా కళాశాలలో నిర్వహించినందుకు గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ ఇతర పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అతిధులను శాలువా, మేమేంటోలతో సత్కరించారు. ప్రతిభ కనపరచిన బాలికలకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాలకు క్రీడా సామాగ్రి కిట్, ట్రస్ట్ చైర్మన్ కె. పార్థసారథి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ట్రస్ట్ కో ఆర్డినేటర్ లు, బాలికలు పాల్గొన్నారు.

# అపరిశుభ్ర వ్యాపారాలపై నగరపాలక సంస్థ ఉక్కుపాదం

**పి.ఆర్. వైన్స్‌కు రూ.10 వేల జరిమానా - నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు, దుకాణాల సీజ్ తప్పదన్న కమిషనర్ చల్లా ఓబులేసు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
నగరంలోని వాణిజ్య, వ్యాపార సంస్థలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. మునగాలపాడు రోడ్డు, సంపత్ నగర్, సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా, కృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్బాస్ నగర్ వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పి.ఆర్. వైన్స్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించిన కమిషనర్, సంబంధిత యాజమాన్యంపై రూ.10 వేల జరిమానా విధించాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.
వ్యాపార సంస్థల యాజమాన్యాలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్న కమిషనర్, నిబంధనలు పాటించని వారిపై జరిమానాలతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి, అవసరమైతే దుకాణాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫంక్షన్ హాల్స్, వైన్ షాపులు, గ్యారేజీలు, కార్ డెకరేటర్స్, టీ షాపులు తదితర సంస్థల్లో పరిశుభ్రత లోపాలు ఎక్కువగా ఉన్నట్లు ఇప్పటికే గుర్తించామని, ఇకపై నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.
అనంతరం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించి అక్కడి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీలు

**ప్రతి రోగి వివరాలు ఈహెచ్‌ఆర్ లో పూర్తి స్థాయిలో నమోదు చేయాలి : డా. కె. వెంకటేశ్వర్లు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని పలు వార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ప్రతి రోగికి సంబంధించిన ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు (ఈహెచ్‌ఆర్) అన్ని మాడ్యూల్స్‌లో తప్పనిసరిగా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి చికిత్స, పరీక్షలు, మందుల వివరాలు, డిశ్చార్జ్ వరకు ప్రతి సమాచారం ఈహెచ్‌ఆర్ లో సక్రమంగా నమోదు చేయడం ద్వారా వైద్య సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించవచ్చని తెలిపారు. అలాగే ఈహెచ్‌ఆర్ నమోదులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఈహెచ్‌ఆర్ నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి రోగి వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ హెల్త్ విధానంలో ఈహెచ్‌ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం వార్డుల్లోని రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ సీఎస్‌ఆర్‌ఎంఓ డా. వి. పద్మజ, డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. రామాంజనేయులు, ఆర్‌ఎంఓ డా. క్లింటన్‌తో పాటు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల్లో సానుకూల ప్రజాభిప్రాయం పెంచేలా
# అన్ని శాఖలు మెరుగైన సేవలు అందించాలి

**పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సమీక్ష - క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల ప్రజాభిప్రాయం (సానుకూల ప్రజా అభిప్రాయం) ఏర్పడేలా అన్ని శాఖలు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలకు అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి శాఖ తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. పరిశ్రమలు, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, తాగునీటి సరఫరా, రహదారులు, విద్య తదితర రంగాల్లో క్షేత్రస్థాయిలో సేవలను మెరుగుపరచాలని ఆదేశించారు.
ప్రతి నెల సీపీఓ పంపించే తక్కువ పనితీరు కలిగిన అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల మూలాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని సూచించారు. తాగునీటి నాణ్యత, పాఠశాలల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, కోడిగుడ్లు, చిక్కీల నాణ్యత, ఆర్‌ఓఆర్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలు, స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు కార్యక్రమాలు, అన్న క్యాంటీన్లు, ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామాల్లో పారిశుద్ధ్యం, పెన్షన్ పంపిణీ, వైద్య సేవలు, డీటీసీ సేవలు తదితర అంశాల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి సానుకూల స్పందన పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లపై చెత్త లేకుండా చూడడంతో పాటు పబ్లిక్ టాయిలెట్లు, వీధి దీపాలు వంటి సౌకర్యాలను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల నుంచి క్యూ ఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలు సేకరించే విధానాన్ని అమలు చేయాలని కూడా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో సి. వెంకటనారాయణమ్మ, సీపీఓ భారతి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ నూతన డి ఈ గ బాధ్యతలు స్వీకరించిన అజయ్.



**రైల్వే కోడూరు జూలై 6 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ గా అజయ్ బాధ్యతలు స్వీకరించారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రం తిరుపతి లో పంచాయతీరాజ్ కార్యాలయంలో పనిచేస్తున్న నాకు రైల్వే కోడూరు పంచాయతీరాజ్ కార్యాలయం డీఈ గా ప్రమోషన్ రావడంతో ఇక్కడికి రావడం జరిగిందన్నారు, అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల విషయంలో రాజీలేకుండా పనులు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు.

## -తాసిల్దార్ ఆకుల.



**రైల్వే కోడూరు జూలై 6 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లె మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సమావేశంలో రైతు, ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధం కావాలని తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు సమావేశంలో పాల్గొన్న అధికారులను ఆదేశించారు ప్రజా సమస్యలు,చిన్న సన్నకారు వ్యవసాయ రైతుల సమస్యలను నానబెట్టవద్దని రైతుల, ప్రజల, సమస్యలు లేకుండా ఉంటేనే ప్రభుత్వాలు ప్రశాంతంగా పనిచేస్తాయన్నారు, ఆ దిశగా అన్ని శాఖల అధికారులు పనిచేయాలని సిద్దేశ్వర రావు సూచించారు,ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు ప్రజల నుండి సుమారు 50కి పైగా వినతి పత్రాలు అందుకోవడం జరిగినదని వినతులను పరిశీలించి సంబంధిత అధికారులకు అందజేసి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పై అధికారులకు తెలియపరచి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు, ప్రధానంగా ఇంటి స్థలాల సమస్య, ఆఫ్ లైన్లో ఉన్న భూముల మ్యూటేషన్, భూముల సరిహద్దులు, ఆధార్ కార్డు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు రావడం జరిగిందన్నారు అనంతరం మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కార విషయములో రైతులు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు, ఈ సమావేశంలో తాసిల్దార్,మండల రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్ నాగలక్ష్మి, వి ఆర్ ఓ శంకరయ్య, షేక్ భాను, నిరంజన్, లక్ష్మయ్య, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు,

# సినిమా టైటిల్‌ను ఆవిష్కరించిన టీజీ వెంకటేష్

**కొండారెడ్డి బురుజు వద్ద ఘనంగా 'అర రే పెద్ద సమస్య వచ్చిందే'**
**టైటిల్ లాంచ్ స్థానిక ప్రతిభకు ప్రాధాన్యం ఇచ్చిన చిత్రబృందం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**కర్నూలు నగరంలోని చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు వద్ద జబర్దస్త్ బృందం సందడి చేసింది. దర్శక నిర్మాత రాజశేఖర్ రూపొందిస్తున్న 'అర రే పెద్ద సమస్య వచ్చిందే' సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమాన్ని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్రబృందం మాట్లాడుతూ, కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహించే సినిమా ఈవెంట్లు విజయవంతమవుతాయని, అదే నమ్మకంతో ఇక్కడ టైటిల్ లాంచ్ నిర్వహించినట్లు తెలిపారు. కర్నూలుకు చెందిన పలువురు కళాకారులు ఈ చిత్రంలో నటించారని, స్థానిక ప్రతిభను ప్రోత్సహించే ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని దర్శక నిర్మాత రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, స్థానిక ప్రతిభను వెలికితీస్తూ ఇలాంటి సినిమాలు నిర్మించడం అభినందనీయమని అన్నారు. కర్నూలు వారే రూపొందించిన ఈ చిత్రానికి కర్నూలు జిల్లా ప్రజలతో పాటు రాయలసీమ ప్రేక్షకులు కూడా మంచి ఆదరణ ఇవ్వాలని కోరారు.

# సర్వే గడువు పొడిగించాలని కమిషనర్‌కు వినతి



**అనంతపురం/గుత్తి, జూలై 6: (రిపబ్లిక్ న్యూస్)**
ప్రత్యేక సర్వే (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువును పొడిగించాలని కోరుతూ గుత్తి మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు మాట్లాడుతూ.. వివిధ కారణాల వల్ల ఇంకా పలువురు ప్రజలు సర్వేలో నమోదు చేసుకోలేకపోయారని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటిని సందర్శించి సర్వే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే బీఎల్ఓల ఫోన్ నంబర్లు వెబ్‌సైట్‌లో ఉన్నప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా చాలామంది ప్రజలకు అవి అందుబాటులోకి రావడం లేదన్నారు. వార్డుల వారీగా బీఎల్ఓల ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచితే సర్వేకు సంబంధించిన సందేహాల నివృత్తితో పాటు నమోదు ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజల సౌకర్యార్థం సర్వే గడువును పొడిగించాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి



**అనంతపురం/గుత్తి, జూలై 6: (రిపబ్లిక్ న్యూస్ )**భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతిని భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గుత్తి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ వెంకప్ప మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జాతీయత భావం, దేశభక్తి, దేశ సమైక్యత కోసం చేసిన కృషిని కొనియాడారు. దేశ సమగ్రత పరిరక్షణలో ఆయన చేసిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం నాయకులు ప్రసంగిస్తూ డాక్టర్ ముఖర్జీ ఆశయాలు, దేశాభివృద్ధికి ఆయన అందించిన సేవలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలమూరు చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నూరుల్ హసన్, భాష, చామంతుల ప్రేమ్‌కుమార్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రంగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బావిగడ్డ ఓబులయ్య, జిల్లా కార్యదర్శులు కవితా శర్మ, బలకా నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు బాబయ్య, వీరోజీరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మూలింటి బాలకృష్ణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కందుల హేమలత, పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రవిబాబు, పట్టణ కార్యదర్శి శైలజ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు రొయ్యల నారాయణ, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరీం, సీనియర్ నాయకుడు హాజీ, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎక్కలూరు జానకిరామ్, బీజేపీ యువమోర్చా పట్టణ అధ్యక్షుడు వసంత్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమాసియలో దారికొస్తున్న పరిస్థితి

## చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ దేశాల నిర్ణయం

**న్యూఢిల్లీ,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**



పశ్చిమాసియాలో ఉద్రిక్తత తగ్గిన నేపథ్యంలో ముడి చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ కూటమికి చెందిన 7 దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఒపెక్ ప్లస్‌కు చెందిన సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, కువైట్, కజక్‌స్థాన్, అల్జీరియా, ఒమన్ దేశాలు ఆగస్టు నుంచి రోజుకు 1,88,000 బారెళ్ల అదనపు ఆయిల్ ఉత్పత్తి చేయడానికి అంగీకరించాయి. ఒపెక్ కూటమి నెలవారీ ఆయిల్ ఉత్పత్తిని పెంచడం ఇది వరుసగా ఐదవసారి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలను స్థిరంగా ఉంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయిల్ ఉత్పత్తిని పెంచడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో చమురు కొరత లేకుండా చూస్తూనే.. ధరలు మరీ పడిపోకుండా సమతుల్యతను కాపాడాలని ఒపెక్ భావిస్తోంది. గ్లోబల్ మార్కెట్లో చమురు ధరల్లో వచ్చే మార్పులు ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు, ద్రవ్యోల్బణంపై నేరుగా ప్రభావం చూపుతాయి. గత మార్చి నెలలో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 120 డాలర్ల వరకు చేరింది. ఇప్పుడు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో ధరలు మళ్లీ పాత స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఒపెక్ ప్లస్ దేశాల అదనపు ఆయిల్ ఉత్పత్తి వల్ల భారత్ లాంటి చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడే దేశాలకు కొంత ఉపశమనం లభించనుంది. దేశంలో చమురు ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది.

# బెంగాల్లో మూడు రాజ్యసభ స్థానాలకు నోటి ఫికేషన్

## 24న ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల

**కోల్‌కతా,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**



పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారైక్ రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ఎన్నికల సంఘం ఈ మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. జులై 24వ తేదీన మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జూలై 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. నామినేషన్ల సమర్పణకు జూలై 14 ఆఖరి తేదీ అని పేర్కొంది. ఎన్నికల సంఘం మూడు ఖాళీలను విడివిడిగా పరిగణిస్తూ ప్రత్యేకంగా నోటిఫికేషన్లు జారీ చేసి, పోలింగ్ నిర్వహించనుంది. జులై 24వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పేపర్‌పై ఓటు వేయడానికి రిటర్నింగ్ అధికారి ఇచ్చే ప్రత్యేక ఊదా రంగు పెన్ను మాత్రమే వాడాలని, ఇతర పెన్నులు వాడితే ఓటు రద్దవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఇక, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుంది. ఓట్ల లెక్కింపు పూర్తైన వెంటనే ఫలితాలు వెల్లడించనున్నారు.

# హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**



కుళ్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు, చెత్తా చెదారం నిండిన కిచెన్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఇలా ఒక్కటేమిటీ అన్నీ కంపే. ఇటీవలి కాలంలో తెలంగాణ రాజధ్యాని ఘనత వహించిన హైదరాబాద్‌లో వరుస దాడుల్లో మన హోటళ్ల బండారం బయటపడింది. ఆకలితో నకనకలాడుతున్న వారంతా ఆవురావురుమని తింటున్న ఆహారపదార్థాలు కుళ్లిన, కాలం చెల్లిన పదార్థాలతో తయారు చేస్తున్నారని అధికారులు బయట పెట్టారు. ఎంతో నమ్మకంతో హోటల్‌కు వెళ్లిన వారికి ఇలాంటి తిండి పెడుతూ కోట్లు వెనకేసుకుంటున్న హోటళ్లను మూసేయాల్సిందే. వారిని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పట్టాల్సిందే.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని అస్సలు వదలకూడదు. ఎందుకంటే వీరి వండివారుస్తున్న తిండి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొత్త కొత్త జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ గుర్తించి ఇలాంటి హోటల్ వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప హైదరాబాద్ పరువు కాపాడుకోలేం. ఇటీవల నగరరంలో వరుసగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వందల కేసులు నమోదు చేశారు. ప్రఖ్యాత హోటళ్లలోనే కంపు కొట్టేలా కిచెన్‌లు ఉంటున్నాయి. కుళ్లిన మాంసాన్ని ఫ్రీజర్‌లో పెట్టి వండి మన ముఖాన పడేస్తున్నారు. ఇకపోతే మేక మాంసంలో ఎద్దుమాసం కలిపి అమ్ముతున్న వారు హోటళ్లకు కూడా దానిని సరఫరా చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే హైదరాబాద్ హోటళ్లు అంటేనే భయమేసేలా దారుణమైన పరిస్థితి తయారయ్యింది. కొంతకాలం పాటు ఎవకవరు కూడా హోటల్‌కు వెళ్లకుండా ఉంటే వారు దారికొచ్చేలా ఉన్నారు. ప్ర.ంలో హైదరాబాద్ అంటే ఎంతో పేరుంది. పర్యాటక రంగంలో ప్రపంచంలో మంచి స్థానం సంపాదించుకుంది. అంతర్జాతీయ పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లోనే పెడుతున్నారు. ఐటి రంగంలో బాగా విస్తరించింది. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. దీంతో దేశవిదేశీయులు అనేకమంది ర ఓజూ హైదరాబాద్ సందర్శనకు వస్తుంటారు. ఇలాంటి ప్రతిభ ఉన్న భాగ్యనగరం కాస్తా మసకబారిపోతోంది. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు ఇలా కుళ్లిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను వండిపెడితే వారి ఆరోగయం ఏం కాను. మనం తినే ఆహారం పరిస్థితి దారుణంగా ఉ ందన్న నిజాలు దాడులతో తెలిసింది. ఇటీవలి కాలంలో వరుసగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూ స్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు పర్యాటక భాగ స్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేక పోతున్నాం. ప్రజలు కూడా తమ పరిసరాలు కాపాడుకోవడం లేదు. నగరాన్ని చెత్తతో నింపి నరకకూపంగా మార్చేస్తున్నారు. ఇది రకమైన అభివృద్ధి అన్నది ప్రజలు ఆలోచించాలి. ట్రాఫిక్ జామ్‌లు, వరదలొస్తే నాలాలు పొండగం, రోడ్లు చెరువులను తలపించడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు తలపించడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులు మంచిదా అన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఇది ఖచ్చితంగా మన నగరాన్ని మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలి. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదికగా మారుతున్న వేళ ప్రజలుగా మనమంతా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. అందమైన ఆకాశ హర్మ్యాలు ఉంటే సరిపోదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్ అందాలను చూసి మురిసి పోవాల్సిందే. అలాగే పరిశుభ్రత కూడా ఇక్కడ ముఖ్యం. అలాగే ఇక్కడ దొరికే తిండి మంచిదనే భరోసా ఉండాలి. సామాన్యుడు కడుపు నిండా భోజనం చేసి, ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత. కానీ, నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు ముగిసిన నిల్వలు, కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల కాసుల కక్కుర్తికి నిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, హోటల్ యజమానిని వదిలేయడం వల్ల వస్తున్న ఉపద్రవంగా గుర్తించాలి. హోటళ్లలో అపరిశుభ్రత, కాలం చెల్లిన పదర్థాలను వాడితే కఠిన చర్యలు ఉండాలి. అవసరమైతే ఆ హోట్‌లను మూసేయాలి. జరిమానాలు విధించాఇ. హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజారోగ్యంతో చెలగాటంగానే చూడాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నేరంగా పరిగణించి, అందుకు తగ్గట్లుగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయా హోటళ్ల యజమానులను రక్షించే రాజకీయ దగుల్బాజీలను పట్టుకోవాలి. దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే, హోటల్ పరిశ్రమలో కఠినమైన 'ఫుడ్‌సేఫ్టీ ఆడిట్ విధానాన్నితీసుకు రావాలి. నిబంధనలు అతిక్రమించిన హోటల్ లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటారన్న భయం కల్పించాలి. అప్పుడే మన హోటల్ వ్యవస్థ బాగుపడుతుంది. లేకుంటే ఇలాగే కుళ్లిన ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగటం తప్పదు.

# పివోకేలో మళ్లీ నిరసనలు

**రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు**

**పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి**

**భారత్ సాయం కొందరి అభ్యర్థన**

**శ్రీనగర్,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**



పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళన కారులను అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. జులై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాక్ సర్కారుకు అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్షమశిక్షణతో వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడిచిపెట్టాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రజల డిమాండ్లకు తూటాలతో స్పందిస్తే.. తమకు ఇతర మార్గాలు ఉన్నాయని పాక్ ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించింది. కాగా.. జేఏఏసీ నేత సర్దార్ అమన్ ఖాన్ మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'మాకు భారత్ సహాయం కావాలి. ఆహారపదార్థాలు, నిత్యావసరాల కొరత ఉంది. మానవతా సాయం అందించండి' అని ఆయన కోరినట్టుగా ఆ వీడియోలో ఉండటం గమనార్హం. నిరసనలను కఠినంగా అణచివేస్తోన్న పాక్.. ఆర్థిక దిగ్బంధనాన్ని విధించిదని అందులో ఆరోపించారు. పరిస్థితులు మరింత దిగజారితే పౌరులు భారత్‌కు వచ్చేందుకు వీలుగా నియంత్రణ రేఖ వెంట సరిహద్దును తెరవాలని అమన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. గత కొన్నిరోజులుగా పీఓకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళనలకు మద్దతు ఇస్తున్న జేఏఏసీని పాక్ ప్రభుత్వం ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద నిషేధించింది. ఈ కమిటీకి చెందిన 600 మంది నాయకులు, కార్యకర్తలను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. నిరసనకారులను అణచివేయడానికి పీఓకేలోకి వెళ్తున్న నిత్యావసర సరకులు, ఆహార పదార్థాలు, అత్యవసర మందులను ప్రభుత్వం అడ్డుకుంది.

# తిరుమలకు కాలినడకన 116 ఏళ్ల వృద్ధురాలు

## విఐపి బ్రేక్ దర్శనం కల్పించిన అధికారులు

**తిరుమల,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**




శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చిన 116 ఏళ్ల వృద్ధురాలు నవనీతమ్మకు టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించింది. నవనీతమ్మతో పాటు ఆమె కుటుంబసభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. వందేళ్లు దాటిన వృద్ధురాలు శనివారం నాడు అలిపిరి నడక మార్గంలో తిరుమలకు వచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను కొంతమంది సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. అయితే ఆ వృద్ధురాలిది కర్ణాటక అని మొదట ప్రచారం జరిగింది. ఇది చూసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వృద్ధురాలి వివరాలు తెలిస్తే టీటీడీ ఆఫీసులో సంప్రదించాలని ఎక్స్‌లో పోస్టు కోరారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది ఆమె వివరాలను సేకరించారు. వృద్ధురాలిని తమిళనాడుకు చెందిన నవనీతమ్మగా గుర్తించి, టీటీడీ చైర్మన్‌కు సమాచారం అందించారు. వృద్ధురాలి వివరాలను తెలుసుకున్న బీఆర్ నాయుడు ఆమెతో పాటు కుటుంబసభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం టీటీడీ అధికారులు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర వేదపండితులతో వేదాశీర్వచనం చేయించి, పట్టువస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు. నవనీతమ్మకు నమస్కరించి ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.దీనిపై బీఆర్ నాయుడు మరోసారి స్పందిస్తూ.. నవనీతమ్మను గుర్తించడంలో తమవంతు సహకారం అందించిన సోషల్‌మీడియా మిత్రులందరికీ, అలాగే టీటీడీ విజిలెన్స్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఒక భక్తురాలి జీవితకాల కోరిక నెరవేర్చిన ఈ సందర్భంగా తమ అందరికీ ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు.

# శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

**ఘనంగా నివాళి అర్పించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళులర్పించారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగం, ప్రజాసేవ పట్ల చూపిన అంకితభావం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన జీవితం 'ధైర్యానికి, మాతృభూమి పట్ల అచంచలమైన నిబద్ధతకు కాలాతీత ఉదాహరణ' అని కొనియాడారు. ప్రధాని మోదీ తన బ్లాగ్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలను ప్రస్తావించారు. శ్యామా ప్రసాద్ సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ, దేశసేవనే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని చెప్పారు. వలస పాలన, విభజన రాజకీయాలు, సామాజిక సవాళ్ల వంటి అంశాలపై ఆయన రాజీపడకుండా పోరాడారని గుర్తు చేశారు. దేశ సమైక్యతే శ్యామా ప్రసాద్ ముఖర్జీ ప్రజాజీవితానికి మూల సూత్రమని ప్రధాని అన్నారు. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్ భారతదేశంలోనే

కొనసాగడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అనంతరం జమ్మూ కశ్మీర్ సంపూర్ణ విలీనానికి కృషి చేస్తూ నిర్బంధంలోనే ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. మ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, 35ఏలను 2019లో తమ ప్రభుత్వం రద్దు చేసిందని, అది శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అని ప్రధాని మోదీ అభివర్ణించారు (ఎనిటతిజీ బీనితిబా). అలాగే కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయసులో వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్యామా ప్రసాద్.. పరిశోధన, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి పరిశ్రమల మంత్రి అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రి ఎరువుల కర్మాగారం వంటి కీలక ప్రాజెక్టులకు పునాది వేశారని ప్రధాని గుర్తు చేశారు.

# పేర్ని నానిలా పార్టీలు మారలేదు

## మంత్రి సత్యకుమార్ కౌంటర్

**అనంతపురం,జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**



వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటారంటూ వ్యాఖ్యానించారు. 'నేను పార్టీలు మారే అవకాశవాదిని కాదు.. నాని అవకాశం కోసం పార్టీలు మారుతాడు. నా రక్తంలోనే కాషాయం ఉంది. ఒక మంత్రిగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోను అని హెచ్చరించారు. జగన్‌ను నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ తిట్టలేదు.. ఆయన వ్యతిరేక సిద్ధాంతాలపైనే మాట్లాడుతాను. సంకీర్ణ ప్రభుత్వంలో నేను మంత్రిని' అని చెప్పుకొచ్చారు. జగన్ ఒక నిలకడ లేని మనిషి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. అమరావతి తొందర్లోనే పూర్తి అవుతుందన్నారు. రాజధానిపై జగన్ మాట్లాడటం చూస్తే అవగాహనా లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కొన్ని చోట్ల మార్పు రావాల్సి ఉందని.. దానిపై కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# రాయికల్ పట్టణం మూడో వార్డులో అభివృద్ధి శూన్యం

## కౌన్సిలర్ రాకేష్ నాయక్ అలసత్వం వల్ల వార్డ్ "అభివృద్ధి జరగలే"

**రాయికల్ జూలై,06( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణ మున్సిపాలిటీ అధికారులకు, నాయకులకు మూడో వార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్కు ప్రజలు సూటి ప్రశ్న!!
లక్షల్లో మున్సిపాలిటీ పర్మిషన్ ఫీజులు లంచాలు వసూలు చేయడం తెలుసు... కానీ కనీస వసతులు కల్పించడం తెలియదామేము ఇక్కడ ఇల్లు కట్టుకుంది మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు తీసుకొని, ప్రభుత్వానికి ట్యాక్సులు కడుతూనే! ఒక్కొక్క ఇంటి పర్మిషన్ కోసం లక్షల రూపాయల దాకా చెల్లించాం.
కానీ, ఇంతవరకు మాకు కనీసం నడవడానికి రోడ్డు లేదు, తాగడానికి నల్లా నీరు లేదు, మురికినీరు పోవడానికి డ్రైనేజీ వ్యవస్థ లేదు.పోనీ సిసి రోడ్డు కాకపోయినా, కనీసం మట్టి రోడ్డైనా పోయించమని ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా, ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఎందుకు



స్పందించడం లేదు
**ఎన్నికలప్పుడు వచ్చే నాయకులకు ఒకే మాట:**
ఓట్ల కోసం వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి గెలిచిన వారైనా, ఓడిన వారైనా... ఎన్నికలు అయిపోయాక ఇటువైపు కన్నెత్తి చూడరా ప్రజా సమస్యలంటే మీకు అంత చులకనా
ఇది కేవలం అభ్యర్థన కాదు... మా హక్కుల కోసం ప్రశ్నిస్తున్నాం!ఇప్పటికైనా రాయికల్ మున్సిపాలిటీ అధికారులు, పాలకులు లంచాలు తీసుకుని మాకు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదు ఇప్పటికైనా స్పందించి మా కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేదంటే మా నిరసనను మరింత ఉధృతం చేస్తామని మూడవవార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్ను ,మున్సిపల్ చైర్మన్ కాట్కామ్ రవీందర్ ను వైస్ చైర్మన్ తురక సౌజన్య శ్రీధర్ రెడ్డిలను హెచ్చరించారు

## రాయికల్ పట్టణ పారిశ్రామికవేత్త వరలక్ష్మి సెలక్షన్ అధినేత ఆడేపు రాజేశ్వర్ మృతి-పలువురు సంతాపం

**రాయికల్ జూలై 06( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త వరలక్ష్మి సెలక్షన్ అధినేత ఆడెపు. రాజేశ్వర్ (వరలక్ష్మి సెలక్షన్)ఈ రోజు అనారోగ్య కారణంగా మరణించారు రాజేశ్వర్ మృతి పట్ల పలువురు రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవిశీదర్, వైస్ చైర్మన్ తురక సౌజన్య శ్రీధర్ రెడ్డి, అలాగే రాయికల్ పద్మశాలి సంఘ అధ్యక్షులు భోగరాజేశం కార్యదర్శి కడకుంట్ల నరేష్,రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమిరెడ్డి,రాయికల్ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు గన్నవరం ప్రభాకర్, పడిగల రవీందర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, రాయికల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషీర్, ఎద్దండి లింగారెడ్డి,రాయికల్ వెంకటరమణ మెడికల్ అధినేతలు బుడికే గంగన్న రాజశేఖర్, గట్టు లక్ష్మి నరసయ్య మామిడాల శేఖర్,రమేష్, దాసరి గంగాధర్ సురకంటి రాజ రెడ్డి,ఆడెపు శంకర్,ఆడపు రాజమౌళి, సౌదీ అరేబియా రియద్ సట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ సంతాపం వెలిబుచ్చారు



## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన జన్మదిన సందర్భంగా తిరుమల వెంకన్న సన్నిధిలో

**రాయికల్ పట్టణం జులై,06 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన జన్మదినం తిరుమల తిరుపతి వెంకటేశ్వర్ల వద్ద జరుపుకోవడం విశేషం తన జన్మదినం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , ఆయన సతీమణి రాధిక తో కలిసి తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే దంపతులు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో, అలాగే జగిత్యాల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని రైతులకు అన్నివిధాల అనుకూలించాలని ప్రార్థించారు.ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులకు అందజేశారు.



## రాయికల్,జగిత్యాల్ పట్టణాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా "జన్మదిన వేడుకలు" శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**రాయికల్ పట్టణం జూలై,06( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జగిత్యాల నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తూ జగిత్యాల పట్టణానికి 235 కోట్లతో 750 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడం, కేంద్ర విద్యాలయానికి ఐదు ఎకరాల స్థలాన్ని చలిగల్ వాలంతరీ లో ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన మన ప్రియతమ నాయకుడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా రాయికల్ పట్టణం గాంధీ చౌక్ లో మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు పండ్లు పంపిణీ చేయడం చేసారు
ఇదిలా ఉండగా జగిత్యాల కొత్త బస్టాండ్ లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద పూల మొక్కలు నాటి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీశీడ్ల వాణి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ సబ్మిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు
ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు కొండపలకల రవీందర్ రావు,కోల



శ్రీనివాస్,ఏనుగు మల్లారెడ్డి, కటి పెల్లి గంగారెడ్డి, సురేందర్ నాయక్, తంగెళ్ల రమేష్, చెర్ల కొండాపూర్ సర్పంచ్ దేవుని రవి, ఇటిక్యాల సర్పంచ్ నీరాటి శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, తటల్ వాయి సర్పంచ్ ఆకుల



మల్లేషశీ, ఉప్పు మడిగే మాజీ సర్పంచ్ ముత్తయ్య, మూటపల్లి సంఘం రమేష్, మున్ను భాయ్, బొద్దుల శివ వివిధ గ్రామాల సర్పంచులు అభిమానులు,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అల్మాయిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ రవిశంకర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా





**అందోల్ ప్రతినిధి జులై 6( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం అల్మాయిపేట్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవిశంకర్ పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రవిశంకర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం..

## రాయికల్‌లో "సఖి" సంకల్ప ఆధ్వర్యంలో 15 స్టాల్స్ ఏర్పాటు

**రాయికల్ పట్టణం జులై,06( రిపబ్లిక్ న్యూస్)**
మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో సఖి సంకల్ప మహిళా కమ్యూనిటీ ఆధ్వర్యంలో జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో 15 వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య సిద్ధార్థ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్టాల్స్‌లో మహిళల చేత తయారైన వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్, జూట్ ఉత్పత్తులు, గృహోపయోగ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వాటిని ప్రదర్శనతో పాటు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు.
సఖి సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు డిజిటల్



స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, సోషల్ మీడియా ప్రమోషన్, ఈ-కామర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు వంటి పలు రంగాల్లో శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా త్వరలో రాయికల్‌లో సఖి సంకల్ప ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సుకన్య సిద్ధార్థ్



వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు,స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొని స్టాల్స్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# చోరీ యత్నం భగ్నం..

## ఇద్దరు నిందితులు రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్

### స్థానిక మహిళ సమయస్ఫూర్తితో సమాచారం

### -వన్‌టౌన్ సీఐ మారుతి శంకర్ చాకచక్యంతో నిందితుల పట్టివేత




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
కర్నూలు పట్టణంలోని గణేష్‌నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో చోరీకి ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను కర్నూలు పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి వేళల్లో నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగ్, గస్తీ విధుల్లో భాగంగా వన్‌టౌన్ సీఐ మారుతి శంకర్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ విజయాన్ని సాధించింది.తాళం వేసి ఉన్న ఓ ఇంట్లోకి అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశించినట్లు స్థానిక మహిళ శ్రీమతి రాజేశ్వరి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇంటిని చుట్టుముట్టారు. చోరీకి యత్నిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు చేసిన నిందితులు కర్నూలు బుధవారపేటకు చెందిన షేక్ ఖాజా, షేక్ ఆలం హుస్సేన్‌లుగా పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యల కోసం కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనలో సమయస్ఫూర్తితో పోలీసులకు సమాచారం అందించిన శ్రీమతి రాజేశ్వరిని, అలాగే వెంటనే స్పందించి నిందితులను పట్టుకున్న వన్‌టౌన్ సీఐ మారుతి శంకర్, హెడ్ కానిస్టేబుల్ ధనరాజ్‌తో పాటు విధుల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు అధికారులు అభినందించారు.కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం

**ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి -వర్షాకాలంలో అప్రమత్తతే ప్రాణరక్షణ: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో ప్రజల అప్రమత్తత అత్యంత కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు. కలెక్టరేట్‌లోని సునయన సమావేశ మందిరంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యుత్ శాఖ జారీ చేసిన భద్రతా సూచనలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.
వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల ముప్పు అధికంగా ఉండే నేపథ్యంలో రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపార సంస్థలు, నిర్మాణ రంగ కార్మికులు విద్యుత్ పరికరాలను వినియోగించే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, దెబ్బతిన్న




విద్యుత్ తీగలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.
విద్యుత్ పనులను అర్హత కలిగిన సిబ్బందితో మాత్రమే చేయించాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. చిన్నారులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.
విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “మూడుముక్కలాట”లో గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్!!

-చలిగల్ వాలంతరి భూమి నుండి కేంద్ర విద్యాలయానికి ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర

-నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడే మాటలు “తెలుగులో పిడుగులు”





**రాయికల్ పట్టణం జులై 06( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో రగులుతున్న పార్టీల పోరు తో ఎవరు ఏం మాట్లాడుతున్నారు అర్థం లేని పోరాటంగా వుంది –

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని సంజయ్ కుమర్ మద్దతు గా జగిత్యాల నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేసిశీడు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సంజయ్ కుమార్ తెలిపారు అందులో భాగంగానే నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో చలిగల్ వాలంతరీ నుండి కేంద్ర విద్యాలయానికి ఐదు ఎకరాలు భూమిని కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది

దీనితో జగిత్యాల ప్రజలు హర్షం వెలిబుచ్చారు

జగిత్యాల జిల్లాలో మూడు ముక్కలాటగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కాగా జీవన్ రెడ్డి బిఆర్ఎస్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్, ధర్మపురి అరవింద్ బిజెపి పార్టీలు మూడు ముక్కలుగా జరుగుతున్న పోరులో సామాన్య ప్రజలు ఇది రాజకీయమా ఒకరిని మించి ఒకరు తిట్టుకోవడం అని ప్రశ్నించుకుంటున్నారు ఇందులో ఒక అడుగు ముందుకేసి ధర్మపురి అరవింద్ ఆయన నోటికి ఏది వస్తుంది ఏది మాట్లాడుతుండు పోయిన కాలాన్ని ప్రజలకు గుర్తుతెస్తున్న ఒకప్పటి దేశ్ముకులులాగా మాటలు ఉన్నాయని దేశముకులను తరిమిన జగిత్యాల జిల్లా ప్రాంత రైతాంగ రోజులను అలా మాట్లాడుతున్న ధర్మపురి అరవింద్ కు తెలవదా జగిత్యాలనేది ఆంధ్రప్రదేశ్ లో రైతాంగ పోరాటం కొరకు జైత్ర యాత్ర జరిపిన నేల అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు సభ్యత అనేది వయసు పెరిగినకొద్దీ చదివిన చదువులకు విలువనిచ్చిన వాడిగా మాట్లాడాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై ఆయన అనే మాటలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది “దవడపండ్లు రాలగొడతాము ఎంఎల్ఎ సంజయ్ కుమార్ ను ఓ జోకర్” ముఖ్యమంత్రి పొట్టోడు అనే మాటలు భావి పౌరులు వింటే వారి ఆలోచనలు ఏ విధంగా ఉంటాయో ధర్మపురి అరవింద్ అర్థం చేసుకోవాలని రాజకీయ పండితులు అంటున్నారు గతంలో ధర్మపురి అరవింద్ కోరుట్లలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన విషయం మర్చిపోతున్నాడు నిజామాబాద్ జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల నియోజకవర్గంలో వాస్తవంగా ప్రధానమంత్రి గా మోడీని చూడాలని అందుకే ఎంపీగా రెండుసార్లు గెలిపించారు అది కేవలం ధర్మపురి అరవింద్ ను చూసి ఓటు వేసిన వారు మాత్రం కారని కేవలం ప్రధానమంత్రి మోడీని చూసి ఓట్లు వేశారని రాజకీయ పండితులు అంటున్నారు ఇక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విషయానికి వస్తే అతను బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయక కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో పనిచేస్తున్నాను అని అనడంలో అంతర్వేంటి –

అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు కానీ వాస్తవంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మునిసిపాలిటీలోకు పెద్ద ఎత్తున నిధులు వచ్చి కొంచెం అభివృద్ధి జరిగింది కానీ కేంద్రీయ విద్యాలయానికి వాలంటరీ భూమిలో కేంద్రీయ విశ్వవిద్యాలయం కట్టుదామని ఎంపీ అరవింద్ జగిత్యాలకు తీసుకురావడం సంతోషకరమైన విషయం!! కానీ దేశ దేశాలు కొట్లడిన చివరికి కార్యదర్శుల స్థాయిలో చర్చలు జరిగి ఒప్పందాలు కుదురుతాయి ఎంపీ అరవింద్ మాటలు మాత్రం “తెలుగులో” “పిడుగులు” లాగా మాట్లాడడం సభ్య సమాజం ఒక ప్రజా ప్రతినిధి అలా మాట్లాడవద్దు,ప్రజలు గమనిస్తున్నారు ఏది అయినా అభివృద్ధిని కాంక్షించాలంటే అందరు కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఆ పలాలు ప్రజలు పొందవచ్చునని రాజకీయ పరిశీలకులు అంటున్నారు కానీ ఎంపీగా ఉన్న ధర్మపురి మాటలను విడిచిపెట్టి మాట్లాడడం బాగుండకపోవచ్చు ఇప్పటికైనా కలిసి కూర్చుండి సమస్యలను పరిష్కరించుకోవాలని మామిడి మార్కెట్ కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోట్ల రూపాయలు లంచాలు తీసుకొని వారికి పది ఎకరాలు గుత్తకు రాసిచ్చాడని దానిని వెంటనే ఖాళీ చేయించాలని అక్కడే కేంద్రీయ విద్యాలయం కడతామనడం సమంజసంగా ఉన్న!! ఆమోదయోగ్యంగా లేదు– మనం మాట్లాడే మాటలు ప్రజలు వింటున్నారు వారికి నచ్చే విధంగా మాట్లాడాలి తిట్టుకోవడంలో అంతర్యం ఏమిటని ప్రజల ప్రశ్నిస్తున్నారు ఇక జీవన్ రెడ్డి విషయానికొస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అంటే నేను అన్న జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేయడంతో మొదలైన లొల్లి చివరికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు ఈ విషయంలో జీవన్ రెడ్డి తప్పిదశీ జరిగిశీది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని సంజయ్ కుమర్ కూ మద్దతు గా జగిత్యాల నియోజకవర్గం అని అనడం అభివృద్ధి జరగాలని అందుకే సంజయ్ ని జివన్ రెడ్డికి ఎదురుగా పెట్టాడు తన సైన్యాన్ని పెంచుకుంటూ పోతున్న రేవంత్ రెడ్డి కూడా జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యే సంజయ్ పై విరుచుకు పడడం సమంజసంగా లేదని విద్యావేత్తలు అంటున్నారు సమయాన్ని బట్టి మాట్లాడలే కానీ తిట్టుకోవడం చంపుకోవడంతో సమస్యలు పరిష్కారం కావు అందుకే జీవన్ రెడ్డి మాట్లాడే మాటలను అదుపుతప్పుతున్నాయని ఆయనకు ఆవేదన ఎంత ఉన్న పరిస్థితులు మారినప్పుడు అర్థం చేసుకుంటే బాగుంటుందని రాజకీయ పండితులు అంటున్నారు ఈ మూడు ముక్కలాటలు లాభపడేది మాత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాత్రమే ఆయన నోటికి తిట్టుకోవడం రావాడం, అరవడం లేదు కాబట్టి అతన్ని ప్రజలు విస్మరిస్తలేరు కానీ చెప్పింది పది సార్లు చెప్పడంలో సంజయ్ కుమార్ కూడా తప్పిదం చేస్తున్నట్టు ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా జగిత్యాల నియోజకవర్గం నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో కూడా అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ధర్మపురి అరవింద్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యలు పరిష్కరించుకుంటే బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారు అభివృద్ధి జరగాలని అందుకే సంజయ్ ని జివన్ రెడ్డికి ఎదురుగా పెట్టాడు తన సైన్యాన్ని పెంచుకుంటూ పోతున్న రేవంత్ రెడ్డి కూడా జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యే సంజయ్కుమార్ పై విరుచుకు పడడం సమంజసంగా లేదని విద్యావేత్తలు అంటున్నారు సమయాన్ని బట్టి మాట్లాడలే కానీ తిట్టుకోవడం చంపుకోవడంతో సమస్యలు పరిష్కారం కావు అందుకే జీవన్ రెడ్డి మాట్లాడే మాటలను అదుపుతప్పుతున్నాయని ఆయనకు ఉన్న ఆవేదన ఎంత ఉన్న పరిస్థితులు మారినప్పుడు అర్థం చేసుకుంటే బాగుంటుందని రాజకీయ పండితులు అంటున్నారు ఈ మూడు ముక్కలాటలు లాభపడేది మాత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాత్రమే ఆయన నోటికి తిట్టుకోవడం కనబడడం అరవడం లేదు కాబట్టి అతన్ని ప్రజలు విస్పర్శ లేదు విస్మరిస్తలేరు కానీ చెప్పింది పది సార్లు చెప్పడంలో సంజయ్ కుమార్ కూడా తప్పిదం చేస్తున్నట్టు ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా జగిత్యాల నియోజకవర్గం నిజాంబాద్ పార్లమెంటు పరిధిలో కూడా అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎంపి ధర్మపురి అరవింద్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముగ్గురు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యలు పరిష్కరించుకుంటే బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారు

# గోదావరి పుష్కరాల కొరకు బోర్డపల్లి,వేంపల్లి వెంకట్రావుపేట్,కలమడుగు, ప్రాంతాలను అభివృద్ధి పరచాలి

**--ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లను**

**రాయికల్ మునిసిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్,బాబులు విన్నపం-**

**రాయికల్ పట్టణం జూలై,06( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వివి రావుపేట్ గోదావరి నది ఒడ్డున గల శ్రీ గంగా గౌరీశ్వర స్వామి దేవాలయం అలాగే రాయికల్ మండలం బోర్నాపల్లి గ్రామంలో శ్రీ రామాలయం గోదావరి నది ఒడ్డున ఉండడం ఇక్కడ పుష్కరాల కొరకు పుణ్య స్థానాలకు గదులు అభివృద్ధి పరచాలని కోరారు

గోదావరి మహారాష్ట్ర నాశిక్ లో పుట్టి తెలంగాణ బాసర లో ప్రవేశించి నిజామాబాద్ అదిలాబాద్ జగిత్యాల్ పెద్దపెల్లి జిల్లాల మీదుగా ప్రవహించె గోదావరి నది

వచ్చే సంవత్సరం పుష్కరాలు జూన్ 2027లో గోదావరి పుష్కరాల కొరకు ఏర్పాటను అప్పుడే ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం




ముఖ్యంగా జగిత్యాల జిల్లాలో ఎద్దండి, మల్లాపూర్,మొగిలిపేట్,వేంపల్లి వెంకట్రావుపేట్, బోర్నపల్లి, కలమడుగు,ధర్మపురి కోటిలింగాల ద్వారా ప్రవహించే గోదావరి నది తెలంగాణ ప్రభుత్వం పుష్కరాల కొరకై ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేకంగా ధర్మపురి కోటిలింగాల భక్తుల సౌకర్యాల కొరకు ఏర్పాట్ల కొరకై 107 కోట్లను ధర్మపురి కోటిలింగాలకి కేటాయించింది అని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు కానీ జగిత్యాల జిల్లాలో ఎద్దండి, మొంగిలిపేట్, వేంపల్లి వెంకట్రావుపేట్, బోర్నపల్లి, కలమడుగు, ప్రాంతాల కూడా గోదావరి పుష్కరాల కొరకు నిధులు కేటాయించాలని రాయికల్ మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్ రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు ప్రభుత్వాన్ని కోరారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గోదావరి పుష్కరాలు జరిగినప్పుడు ధర్మపురితో బోర్నపల్లి,కలమడుగు, వేంపల్లి వెంకట్రావుపేట్,మొగిలిపేట్ ఎద్దండి ప్రాంతాలలో గోదావరి పుష్కరాల్లో స్థానాలు ఆచరించారని అక్కడ తగిన ఏర్పాటు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడి వేశీపల్లి వెంకట్రావుపేట్, కలమడుగు ,మొగిలిపెట్,ఎద్దండి, గోదావరిరేవులకు అభివృద్ధిలో చేయాలని స్థానాల గదులు కట్టాలని బాత్రూములను స్నానాల గదులు ఆడవారికి బట్టలు మార్చుకునే సౌకర్యం ఏర్పాటు చేయాలని పల్లికొండ గంగధర్ కోరరు

# ముప్పైఏండ్ల పాటు బీఎస్పీ జెండాను విడవని వీరుడు దర్శనం గంగాధర్

**దర్శనం గంగాధర్ సంస్మరణ సభలో**

**బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

**ఆయన కుటుంబానికి 60,000/- ఆర్థిక సహాయం**

**కరీంనగర్ ప్రతినిధి జులై 6( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ముప్పైఏండ్ల పాటు బీఎస్పీ జెండాను విడవని వీరుడు దర్శనం గంగాధర్ అని బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు వెములవాడ అసెంబ్లీ రుద్రంగి గ్రామం లో ఏర్పాటు చేయబడ్డ సంస్మరణ సభ లో స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలు గంగాధర్ గారి సంస్మరణ సభ కు పెద్ద సంఖ్య లో తరలి వచ్చారు. పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం రామచంద్రం మాట్లాడుతూ గంగాధర్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.



ముప్పై సంవత్సరాలు గా ఏ పార్టీ లోకి వెళ్లకుండా పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. ఒక పక్క దొరల నియంతృత్వం కొనసాగుతుందని ఈ ప్రాంతంలో యువకులు మావోయిజం వైపు పోతుంటే సామాజిక పరివర్తన కోసం అంబేద్కరిజమే సరైనదని అందుకు బీఎస్పీ ఒక్కటే బహుజనుల మీద జరుగుతున్న వివక్ష దోపిడి దాడుల నుండి కాపాడుతుందని వివరించి ఎంతో మందిని బీఎస్పీ వైపు ఆలోచింప చేశారని గుర్తు చేశారు. పార్టీ సమావేశానికి ఢిల్లీ వరకు సైతం ఆజరయ్యారు అని గుర్తు చేశారు అన్నారు. అన్ని రాజకీయ పార్టీ లు పెట్టిన ప్రలోభాలకు ఏమాత్రం లొంగకుండా తను బీఎస్పీ పార్టీ లోనే కొనసాగిన నికార్సైన నాయకుడు దర్శనం గంగాధర్ అని గుర్తు చేశారు. గజ్జెల అశోక్ పాడిన పాటలకు ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం ఆయన కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యం లో పార్టీ నాయకులు ద్వారా కార్యకర్తల నుండి సేకరించిన 60,000/- అరవై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అడ్వకేట్ నిషాని రామచంద్రం చేతుల మీదుగా వారికి అందించారు. ఈ సంస్మరణ సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల వెంకన్న , అదిలాబాద్ జోన్ ఇంచార్జి కల్లెపెల్లి రాజేందర్, పార్లమెంట్ ఇంచార్జ్ బోయిని బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మహేష్ , జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్ , జిల్లా మాజీ ఇంచార్జి మేకల మునీందర్ , రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి ఇంతని భాను , మాజీ జిల్లా కార్యదర్శి కట్కూరి శంకర్ , తదితర నాయకులు ఉన్నారు

# ఎన్యూమరేషన్ పత్రాలను పూరించి త్వరగా బిఎల్వోలకు అందజేయండి.

**డి ఆర్ యు సి సి సభ్యుడు తల్లెం.**

**రైల్వే కోడూరు జూలై 6 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజారు నందు సోమవారం సర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాలను సంబంధిత ఓటర్లకు బిఎల్ఓ ల ద్వారా పంపిణీ చేసి వాటిని వెంటనే పూరించి మరల బిఎల్ఓ లకు అందజేయాలని రాయలసీమ జోన్ వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు , డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు,

ఈ సర్ కార్యక్రమంలో భాగంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీయొక్క ఓటు హక్కును కాపాడుకోవాలి అంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఓటర్ కీ సంబంధించి ఎన్యూమరేషన్ పత్రాలను ఇవ్వడం జరుగుతుందని అందులో మీ యొక్క ఓటుకు సంబంధించి పూర్తి సమాచారం నమోదు చేసి మరల ఆ యొక్క పత్రాలను సంబంధిత బి ఎల్ వో కు అందజేసి అంతర్జాలం ద్వారా నమోదు చేసుకుంటారని తద్వారా మీ యొక్క ఓటు హక్కును కోల్పోకుండా 20 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ యొక్క ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి ఒక్క ఓటర్ అవగాహనతో ఈ యొక్క సర్ కార్యక్రమాన్ని వినియోగించుకుని మీ ఓటు మీ ఆయుధం అనే నినాదంతో ఓటర్లంతా తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి రమేశ్,శేఖర్, మేడా వెంకట సుబ్బయ్య, పవన్, రమణ,శ్రీను, వెంకటేష్, సురేంద్ర లు పాల్గొన్నారు.



# బోయకొండ గంగమ్మను దర్శించుకున్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి





**బోయకొండ జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆయనకు పూర్ణకుంభం పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు మెమొంటోతో సత్కరించారు అనంతరం ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. బోయకొండ గంగాపురం ఆర్ఆర్ కాలనీ లకు చెందిన బాల గంగిరెడ్డి ప్రసాదు జీవీఎస్ రమణ తదితర వైసిపి నాయకుల కోరిక మేరకు వారి ఇండ్లకు వెళ్లారు నూతన వధూవరులను ఆశీర్వదించారు అంతకుముందు బోయకొండ భవాని నగర్ లో నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మిద్దింటి కిషోర్, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి గజమాలవేసి బాణా సంచాలతో ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాకుండా చౌడేపల్లి నుంచి బోయకొండ వరకు ప్రతి గ్రామంలోనూ ప్రజల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ,మండల వైసీపీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి, రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు, మహిళా కార్యదర్శి రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, , ధర్మకర్త పవన్ రాయల్, రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అనుప్రియ మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, లడ్డు రమణ ,జంగాలపల్లి రమణ, శెట్టిపేట శంకరప్ప, వెంకటరెడ్డి, శేషాద్రి ,శ్రీరామ్ భారత్ వరుణ్, అరుణ్ కుమార్ ,షంషీర్, గిరి, అల్తాఫ్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ బహుజన సమాజ్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎర్ర శంకర్ గారు మరియు జిల్లా కమిటీ సభ్యులు మెదక్ టౌన్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.




**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో బహుజన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, శాంతి భద్రతల అంశాలు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితుల గురించి సీఐ గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

దీనిపై స్పందించిన సీఐ గారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎర్ర శంకర్ గారు, జిల్లా ట్రెజరర్ శ్రీ ఆనంద్ కుమార్ గారు, జిల్లా కార్యదర్శి శ్రీ ఆశిష్ కుమార్ గారు, అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ గోలపల్లి సాయిగౌడ్ గారు, అసెంబ్లీ అభ్యర్థి శ్రీ కొమ్ము భాస్కర్ గారు, నాయకులు శ్రీ పగడ సన్నన్ గారు, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలి

**ప్రతి అంశంలో ఖచ్చితమైన సమాచారం, నాణ్యమైన ప్రజెంటేషన్ ఉండాలి**

**అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో సిద్ధంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, జూలై 06( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, పూర్తి సన్నద్ధతతో పనిచేసి ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనకు సంబంధించిన నోట్స్‌లో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అధికారులు అత్యంత క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వివరాల నమోదు, స్పెల్లింగ్, డ్రాఫ్టింగ్ లేదా ఇతరత్రా లోపాలు ఏవైనా ఉంటే వెంటనే సరిదిద్ది, సవరించిన సమాచారాన్ని తక్షణమే సమర్పించాలని సూచించారు. స్టాళ్ల ఏర్పాటు, ఫ్లెక్సీల రూపకల్పన, ప్రదర్శించనున్న అంశాలు, ముఖ్యమంత్రికి సమర్పించనున్న బ్రీఫింగ్ నోట్స్‌ను కూడా వెంటనే సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు సంబంధించిన గణాంకాలు పూర్తిగా ఖచ్చితంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా భూగర్భ జలమట్టాలు, గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, సామాజిక భద్రత పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలు, బంగారు కుటుంబం, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల వివరాలను పలుమార్లు పరిశీలించి సరైన సమాచారాన్నే సమర్పించాలని సూచించారు. హౌసింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్లు, రేషన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్ల వంటి వ్యక్తిగత లబ్ధిదారుల వివరాలను అత్యంత జాగ్రత్తగా ధృవీకరించాలని ఆదేశించారు. యాక్షనబుల్ పాయింట్స్‌లో ప్రతి అంశానికి కొలిచే విధంగా స్పష్టమైన గణాంకాలు ఉండాలని తెలిపారు. మిల్లెట్స్ సాగు విస్తీర్ణం, మిర్చి ఉత్పత్తి, పండ్ల తోటలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, పరిశ్రమల సంఖ్య, 500 ఎంఎస్ఎంఈల ద్వారా కల్పించిన ఉపాధి తదితర వివరాలను స్పష్టమైన సంఖ్యలతో సమర్పించాలని సూచించారు. అలాగే సబ్‌సెక్టార్ వారీగా జివిఎ, జిల్లా 15 శాతం వృద్ధిరేటుకు సంబంధించిన వివరాలను గ్రాఫ్‌ల రూపంలో కాకుండా స్పష్టమైన గణాంకాలతో పొందుపరచాలని ఆదేశించారు. టూరిజం, జలహారతి, ప్రకృతి వ్యవసాయం, స్మార్ట్ వాటర్ మానిటరింగ్, సహకార రంగ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, సమయపాలనతో, తమ శాఖ అంశాలపై సంపూర్ణ అవగాహనతో పనిచేసి సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**రూ.91.90 లక్షల నగదు బహుమతులు**

**యువత పెద్దఎత్తున నమోదు చేసుకుని అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**జిల్లా కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అమరావతి ఛాంపియన్‌షిప్2026 పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండర్-17, అండర్-23 విభాగాల్లో 12 క్రీడాంశాలతో అమరావతి ఛాంపియన్‌షిప్2026ను నిర్వహిస్తోందన్నారు.మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు దశలవారీగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు మొత్తం రూ.91.90 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద ఎత్తున నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# నంద్యాలకు నూతన ఏఎస్పీగా ఆర్. సుస్మిత



**నంద్యాల జులై 06( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాకు నూతనంగా ఐపీఎస్ అధికారిని శ్రీమతి ఆర్ .సుస్మిత రామనాథన్ ని అసిస్టెంట్ సూపర్టెండెంట్ఆఫ్ పోలీస్ ఏఎస్పీగా వచ్చారు. ఆమె 1995 వ సంవత్సరంలో సొంత రాష్ట్రం తమిళనాడులో జన్మించారు. ఆంధ్రప్రదేశ్ కేడర్ కు చెందిన 2023- 11-13 ,వ సంవత్సరం బ్యాచ్ అధికారిని ఇండియన్ పోలీస్ సర్వీసులో చేరడానికి ముందు ఆమె గణనీయమైన వ్యక్తిగత ప్రతికూలతలను అధిగమించి ఆమె పేరు ప్రతిష్టలు సంపాదించుకొని ఎంతో ప్రసిద్ధి చెందారు. బాల్యం నుంచి ఆమె నేపథ్యము శ్రీమతి సుస్మిత రామనాథన్ ఐపీఎస్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన కుటుంబం ఆమె కుటుంబం ఎంతో వేదనకు గురై న కుటుంబం ఆమె తండ్రి జీడి రైతు 2004 వ సంవత్సరంలో హిందూ మహాసముద్ర సునామి వల్ల వారి తండ్రిగారి జీవనోపాధి నాశనమైంది. తమ ఇంటిని కోల్పోయి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఆమె తల్లిదండ్రులు తమ కుమార్తెల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు గతంలో ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రింట్ మీడియా ద్వారా అనేక విషయాలు తెలుసుకున్నాం. ఆమె ఇంజనీరింగ్ లో బి .ఇ, బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీర్ డిగ్రీ తమిళనాడు యూనివర్సిటీ నుండి తీసుకున్నది ఆమె యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జర్నీని పరిశీలించినట్లయితే ఆమె పట్టుదలతో సుస్మిత తన తొలి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రయత్నాలలో ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నప్పటికి ఆమె ఎన్నడూ పట్టుదలను, ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకుండా వదులుకోకుండా చివరకు 2022 వ సంవత్సరంలో తన ఆరవ ప్రయత్నములో సివిల్ సర్వీసెస్ పరీక్ష ఉత్తీర్ణత సాధించి ఆల్ స్టార్ ర్యాంకు పొందింది. దేశపు ఆల్ ఇండియా ర్యాంకు 528 సాధించినది. ఆంధ్రప్రదేశ్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 2026 సంవత్సరంలో ఆమె ఆంధ్రప్రదేశ్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రతిష్టాత్మక పేరేడ్ కమాండర్ గా పని చేశారు. ప్రస్తుతము జూలై 2026 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సుస్మితను అధికారికంగా నంద్యాల ఏఎస్పీగా బదిలీ చేసి ఆమెను నియమించింది ఆమె శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి ఉన్నత మరియు గ్రామీణ పోలీస్ కార్యకలాపాలను నిర్వహించడంలో ఆమెకున్న నేపథ్యం అత్యంత క్రమశిక్షణతో కూడిన ఏకాగ్రతతో కూడిన శాంతిభద్రతల అమలుకు ఆమెకు మంచి పేరు తెచ్చి పెట్టినది. ఆమె హాయంలో నంద్యాల పోలీసులు ప్రస్తుతం అమలు చేస్తున్న నిర్దిష్ట పరిపాలన లక్ష్యాలు మరియు భద్రత కార్యక్రమాల గురించి సుస్మిత గారు మరింత లోతుగా తెలుసుకొనే అవకాశాలు ఉన్నాయని మేధావులు ప్రజాస్వామ్యవాదులు చర్చించుకుంటున్నారు.

# ప్రజా అర్జీలను నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ కు 325 దరఖాస్తులు**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**





**నంద్యాల బ్యూరో, జూలై 06( రిపబ్లిక్ న్యూస్)** ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరిస్తున్న ప్రతి అర్జీని నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) ద్వారా ప్రజల నుండి స్వీకరిస్తున్న ప్రతి అర్జీని అత్యంత నాణ్యతతో, అర్జీదారుడు పూర్తిగా సంతృప్తి చెందేలా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు కేవలం అర్జీలను క్లోజ్ చేయడం కోసం కాకుండా, సమస్య మూలాల్లోకి వెళ్లి అర్జీదారుడు మెచ్చేలా, శాశ్వత పరిష్కారం చూపేలా నాణ్యతతో పని చేయాలన్నారు. గతంలో పరిష్కారమయ్యాక కూడా దరఖాస్తుదారులు అసంతృప్తితో మళ్లీ సమర్పించిన (రీఓపెన్) అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అవి పదే పదే రీఓపెన్ కాకుండా తగిన కృషి చేయాలన్నారు. ప్రతి అర్జీకి నిర్దేశించిన కాలపరిమితి లోపే నాణ్యమైన రీతిలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, అర్జీదారులకు జవాబుదారీతనంతో సేవలు అందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిఆర్ఓ స్పష్టం చేశారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 177 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని డిఆర్ఓ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 177 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 5, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 12, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 50, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 73, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 31, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 3గా ఉన్నాయని డిఆర్ఓ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) నంద్యాల పట్టణానికి చెందిన సి.లక్ష్మి తనకు ఎలాంటి సొంత ఇల్లు లేదని తనకు ప్రభుత్వం నుండి సొంత ఇల్లు ఇప్పించగలరని కోరుతూ డిఆర్ఓ కు దరఖాస్తు సమర్పించారు.




2) డోన్ మండలం, కామగనికుంట్ల గ్రామానికి చెందిన వడ్డె కుంచెపు మద్దయ్యకు గ్రామ పొలిమేరలో సర్వే నెం.381/బి2లో 0.10 సెంట్లు, 383/3లో 0.42 సెంట్లు, 383/4లో 0.29 సెంట్ల భూమిని ఆన్లైన్ లో నమోదు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ కు అర్జీ అందజేశారు.

3) మిద్దూరు మండలం, మాసాపేట గ్రామానికి చెందిన అక్బర్ బాషాకు సర్వే నెం.136లో 3.16 సెంట్ల భూమి కలదని, కానీ రీసర్వేలో 2.64 సెంట్ల స్థలం మాత్రమే ఆన్లైన్ లో నమోదు అయ్యిందని మిగతా భూమిని ఆన్లైన్ ఎక్కించగలరరని కోరుతూ డిఆర్ఓ కు దరఖాస్తు ఇచ్చారు.

# గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్లో ఇంట్రా క్రికెట్ లీగ్ పోటీలు.

**ముఖ్య అతిథులుగా డాక్టర్ రవి కృష్ణ, పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి.**

**క్రికెట్ లీగ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం.**





**నంద్యాల జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా బాబా నగర్ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆహ్లాదకరంగా ఇంట్రా స్కూల్ క్రికెట్ పోటీలను ఘనంగా నిర్వహించారు. గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను నిర్వహించగా ముఖ్య అతిథిగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు. ఇంట్రా క్రికెట్ పోటీల్లో దాదాపు 8 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీలను విద్యార్థులు ఆహ్లాదకరంగా తిలకించి క్రీడాకారులను ఉత్సాహపరిచేలా కేరింతలు కొట్టారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, క్రీడలపై ఆసక్తి పెంచేలా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని చెప్పారు. క్రీడలు ఆడించేలా చరోచూపాలని క్రీడలతోనే విద్యార్థులకు మనోధైర్యం మేధాశక్తి పెరుగుతుందని గుర్తు చేశారు. మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడా పోటీల్లో పాల్గొనేలా చూడాలని తెలిపారు. ఇంట్రా క్రికెట్ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఉషా కళ్యాణి, స్కూల్ డీన్ బేగం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**ప్రతి అంశంలో సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలి**

**బనగానపల్లెలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)** 9వ తేదీన బనగానపల్లెలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాన్, ముఖ్యమంత్రి పర్యటన ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్‌తో కలిసి హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ప్రజావేదిక, పార్కింగ్ ప్రాంతాలు, తహసీల్దార్ కార్యాలయం, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించే ప్రదేశాలను సందర్శించి ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, ప్రతి ఏర్పాటును అత్యంత నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి చిన్న లోపానికీ తావు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సభకు వేలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు, షామియానాలు, కూర్చునే ఏర్పాట్లు, తగిన బ్యారికేడింగ్ తదితర అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సులభంగా రాకపోకలు సాగించేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. పోలీసు, రెవెన్యూ, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్‌తో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి ఏర్పాటును నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించనున్న నేపథ్యంలో కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను తెలుసుకోనున్నందున రైతుల సమావేశం సజావుగా సాగేలా వేదిక, సమావేశ నిర్వహణ, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలను పకడ్బందీగా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి, కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com